ఉద్యమవార్తలు

# కోవిడ్-19 - సామాజిక కార్యక్రమాలు

నెల్లూరు

## సామాజిక బాధ్యతలో నెల్లూరు యుటిఎఫ్ - 30 లక్షల రూపాయలు విరాళాల సేకరణ



లాక్ డౌన్ కారణంగా దినసరి కూలీలు,పనులు లేక రెక్కాడితే గాని డొక్కాడని పేద ప్రజలు, గిరిజనులు, బడుగు, బలహీన వర్గాలు, పరిశ్రమలు మూతపడటంతో పని కోల్పోయిన తాత్కాలిక ఉద్యోగులు, ఉపాధి కోల్పోయి జీవనం గడపలేని గడ్డు స్థితిలోని పేదలకు మన వంతు సహకారం అందించాలని యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు జిల్లా, మండల కమిటీలు సేవా కార్యక్రమాలు అందుకున్నాయి. జిల్లా వ్యాప్తంగా అనేక మంది కార్యకర్తలు, ఉపాధ్యాయులు ఇందులో పాలుపంచుకున్నారు. రాష్ట్ర, జిల్లా నాయకత్వం జిల్లా కేంద్రం నుంచి నిరంతరం ఫాలోఅప్ చేస్తూ శాఖలను ప్రోత్సహించడం జరిగింది.

జిల్లా శాఖ తమ వాట్సఅప్ గ్రూపులలో విరాళాలను ప్రకటించమని కోరిన వెంటనే 49 మండల శాఖలలో దాదాపు మూడు వేల మంది కార్యకర్తలు, సభ్యులు, సానుభూతిపరులు, సీనియర్ కార్యకర్తలు స్వచ్ఛందంగా 30 లక్షల రూపాయలు విరాళాలు ఇచ్చారు. ఇందులో అత్యధిక సంఖ్యలో మహిళలు ఉండడం విశేషం. సామాజిక చైతన్యం కలిగిన కార్యకర్తలు ఉన్నారు అనడానికి ఇదే నిదర్శనం. ఈ మహా యజ్ఞంలో నెల్లూరు రూరల్, నగర శాఖలలో దాదాపు నాలుగు లక్షలకు పైగా విరాళాలు సేకరించాయి. వెంకటగిరి, బుచ్చి, సూళ్లూరుపేట, నాయుడుపేట కేంద్రాలలో మండలాలు సంయుక్తంగా, ప్రాంతీయంగా కార్యక్రమాలు చేశాయి. దాదాపు రెండు లక్షల వంతున విరాళాలు సేకరించాయి.కోట, గూడూరు, పొదలకూరు, నెల్లూరు, ఆత్మకూరు, ఉదయగిరి, వింజమూరు, కావలి ప్రాంతీయ కేంద్రాలలో మండలాల వారీగా కార్యక్రమాలు చేశాయి. దాదాపు 50 వేల వంతున విరాళాలు సేకరించారు.

15 రకాల నిత్యావసర సరుకులు, బియ్యం, కూరగాయలు, మాస్కులు జిల్లాలో దాదాపు 400 గ్రామాల్లో ఎనిమిది వేల పేద కుటుంబాలకు పంపిణీ చేయడం జరిగింది. కొన్ని ప్రాంతాలలో భోజనం పంపిణీ చేయడం జరిగింది. కరోనా పట్ల వారికి అవగాహన కల్పిస్తూ మీటింగ్ నిర్వహించారు. కొన్ని ప్రాంతాల్లో కరపత్రాలు పంచారు. ఈ సేవా ఉద్యమంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ వి.బాల సుబ్రహ్మణ్యం గారు, రాష్ట్ర కార్యదర్శి కె.పరంధామయ్య గారు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్.నవకోటేశ్వరరావు, కె.తులసి రాంబాబు గారు, జిల్లా సిఐటియు, డి.వై.యఫ్.ఐ., వ్యవసాయ కార్మిక సంఘం, ఎల్ఐసి, జనవిజ్ఞాన వేదిక నాయకులు మరియు మండల అభివృద్ధి అధికారులు, మండల రెవెన్యూ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, పోలీస్ డిపార్ట్మెంట్ వారు పాల్గొనడం జరిగింది. పైవారందరూ సేవా కార్యక్రమాలు చేస్తున్న యు.టి.ఎఫ్ సంఘాన్ని అభినందించడం జరిగింది.

### సీతారామపురం



45మంది యూటీఫ్ కార్యకర్తలు కరోనా బాధితులకు సహాకారం చేయ రూ.44320 లు విరాళాలు ఇచ్చారు. సీతరాంపురం గుండుపల్లి, చోడసిద్ధపల్లి గిరిజన కాలనిలో 128 పేద కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణి చేసిరి. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తిరుపతయ్య, కె.చంద్రశేఖరరెడ్డి, మండల అధ్యక్ష, కార్యదర్సులు సి.హెచ్. రవీంద్రరెడ్డి, వై.గురవయ్య మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఉదయగిరి



ఉపాధ్యాయుల నుండి సేకరించిన విరాళాలతో మూడు విడతలుగా పేదలకు సహాకారం అందించారు. 40 మంది ఉదయగిరి పంచాయతీ పరిశుద్ధ్య కార్మికులకు 21000 రూపాయలతో నిత్యావసర సరుకులు మరియు కూరగాయలను పంపిణి చేయడము జరిగినది. ఉదయగిరి గిరిజనకాలని, కొత్తపల్లి, ఆర్లపడియా, పప్పులవారిపల్లి గ్రామాల్లో 80 పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపినిచేసిరి. ఈ కార్యక్రమములో మండల తహాశీల్దార్

భీమాప్రసాద్ మండలాభివృద్ధి అధికారి వీరాస్వామి, మండల విద్యాశాఖాధికారి పి.మోహన్ రావు, ఉదయగిరి ఎస్.ఐ జ్యోతి గారు, యు.టి.ఎఫ్ రాష్ట్రకార్యవర్గసభ్యులు కె. చంద్రశేఖరరెడ్డి, జిల్లాకార్యదర్శి తిరుపతయ్య, కుటుంబసంక్షేమపథకం డైరెక్టర్ నాయబ్, మండల అధ్యక్షులు సుబ్బారెడ్డి, ప్రధానకార్యదర్శి ఎలీషా, సీనియర్ నాయకులు అంజాద్, ఏడుకొండలు,ఫణిరాజు,కరీమ్,ఖాదర్ బాష, పెంచల సాయి, నస్రుల్లా సి.ఐ.టి.యు నాయకులు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

**దుత్తలూరు**



దుత్తలూరు మండలం లోని 50 నిరుపేద కుటుంబాలను గుర్తించి వారికి అవసరమైన నిత్యావసర సరుకులు 1.బియ్యం 5కేజీలు, 2.కందిపప్పు 1కేజీ, 3.నూనె,1కేజీ, 4.ఉప్పు 1కేజీ, 5.చింతపండు 1/4కేజీ, 6.కారం 1ప్యాక్, 7.పసుపు 1ప్యాక్, 8.మిర్చి 1/4కేజీ, 9.బంగాళాదుంప 1/2కేజీ, 10.టమోటా 1కేజీ, 11.ఎర్రగడ్డలు 1కేజీ, మొత్తం 600 రూపాయలు విలువ గల ప్యాకెట్ ను ఒక్కక్క కుటుంబానికి అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ఇ. బాలరాగయ్య గారు, ప్రధాన కార్యదర్శి ఎ. వెంకటేశ్వర రెడ్డి గారు, పి.వెంగళ రావు, డి.వి.రవీంద్ర బాబు, వై. రమణారెడ్డి, ఎస్. భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రత్యేక అతిధిలు గా ఎంపీడీఓ గారు, తహాసీల్దార్ గారు, ఎస్. ఐ గారు తదితరులు పాల్గొన్నారు. ప్రత్యేక అతిధులు మాట్లాడుతూ యూ.టి.యఫ్. ఉపాధ్యాయులు ఈ విధంగా పేదవారికి సహాయం అందించుటకు ముందుకు రావటం చాలా సంతోషంగా ఉందన్నారు.

**వరికుంటపాడు**




యూటీఫ్ ఇచ్చిన పిలుపు స్పందించిన దాతల దాతృత్వానికి సదా నమస్కారాలు. గొప్ప మనసు తో స్పందించి వెంటనే విరాళాలు ఇచ్చారు. 45 మంది దాతల నుండి రూ.65094 /- విరాళాలు సేకరించడమైంది. నిత్యావసర సరుకులను 117 పేద కుటుంబాలకు మూడు విడతలుగా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ శ్రీనివాసులు, ఎంపిడిఓ సురేషబాబు, ఎంఇఓ షావుద్దీన్, సీనియర్ కార్యకర్తలు నాగార్జున, హరిచంద్రప్రసాద్, సుబ్బారావు,కాంతరావు మండలాధ్యక్ష ప్రధానకార్యదర్సులు డి.వెంకటేశ్వర్లు, కె.కరిముల్లా పాల్గొన్నారు.

**మర్రిపాడు**




మర్రిపాడు మండల శాఖ పిలుపు మేరకు 88 మంది మన కార్యకర్తలు స్వచ్ఛందంగా రూ 88016/- ఇచ్చారు. మండల శాఖ ఆధ్వర్యంలో... కరోనా వైరస్ ప్రభావం వలన లాక్ డౌన్ కారణంగా నిరుపేదలైన పల్లవోలు, పడమటి నాయుడు పల్లి గ్రామాలలోని గిరిజన వాసుల 161 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగినది. (ఐదు కేజీలు బియ్యం, అర కేజీ కందిపప్పు, ఒక కిలో నూనె, పావు కేజీ చింతపండు, ఒక కేజీ ఎర్రగడ్డలు, పసుపు, కారం, ఉప్పు, సబ్బులు పంపిణీ చేయడం జరిగినది) ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ జి సుబ్బరాయుడు, మండల గౌరవ అధ్యక్షులు వెంగయ్య, మండల అధ్యక్షులు భాస్కర్, ప్రధాన కార్యదర్శి ఇనాయత్ కరిముల్లా, జిల్లా కుటుంబ సంక్షేమ డైరెక్టర్ నాయబ్, మండల ఉపాధ్యక్షుడు సుధాకర్, మరియు సీనియర్ నాయకులు రమణయ్య, మోహన్ ప్రసాద్, జి. ప్రసాద్, ఇస్మాయిల్, రాజా, నరహరి, సుబ్బరాయుడు, విజయ భాస్కర్ రెడ్డి, రసూల్ తదితరులు పాల్గొనడం జరిగింది.

**వింజమూరు**



మండలశాఖ వాట్సాప్ ద్వారా లాక్ డౌన్ బాధ్యుతుల సహాయర్థం విరాళాలకు ఇచ్చిన పిలుపుకు సభ్యులు, సానుభూతి పరుల స్పందన ఉత్సాహపూరితం. 42మంది దాతలు నుంచి రూ 27900/-లు సేకరించారు. మండలంలోని 50 నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు. నల్లగొండ యస్.టి. కాలనీ లో నిరుపేదలైన 40 కుటుంబాలకు యూటీఫ్ ఆధ్వర్యంలో సంజీవరెడ్డి మరియు ఓబులరెడ్డి దాతల సహాయం తో 400 ల

కేజీల బియ్యం, 40 నూనె ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. యూటీఫ్ కార్యకర్తలు కూరగాయలు అందించారు. ఈ కార్యక్రమంలో జి. కామక్షయ్య, కోటేశ్వరరావు, మధు, చెంచాలబాబు మరియు సీనియర్ కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేశారు.

**కలిగిరి**



మండల శాఖ ఆధ్వర్యంలో కొంతమంది దాతల సహకారంతో దాదాపు 200 మందికి రోజువారీ వ్యవసాయ కార్మికులకు మాస్కులు పంపిణీ చేశారు. కోవిడ్-19 కారణంగా లాక్ డౌన్ నేపథ్యంలో ఉపాధి కోల్పోయిన వెంకన్నపాలెం గిరిజన కాలనిలోని 55 నిరుపేద కుటుంబాలకు మరియు కలిగిరి పంచాయతీ పరిధిలోని 20 మంది పారిశుధ్య కార్మికులు మండలశాఖ ఆధ్వర్యంలో రూ. 41000 విలువైన నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ముఖ్య అతిథిగా కలిగిరి ఎంఇఓ అబ్దుల్ రజాక్ పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో యూటీఫ్ జిల్లా కార్యదర్శి వి.మాధవ, జిల్లా కుటుంబ సంక్షేమ బోర్డ్ సభ్యులు నాగార్జున, మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు భాస్కర్ రెడ్డి, కృష్ణ, సీనియర్ నాయకులు జి.వెంకటేశ్వ రులు గారు, గౌరవాధ్యక్షులు వెంకటేశ్వర్లు, యుటియఫ్ కార్యకర్తలు, మాల్యాద్రి, డి.మధు, నాగేశ్వరరెడ్డి, శేషగిరిరావు, శేషులు, షంషుద్దీన్ పాల్గొని నిత్యావసర సరుకులు అందజేశారు.

**కొండాపురం**



కొండాపురం యు.టి.ఎఫ్. మండల శాఖ ఆధ్వర్యంలోని కొండాపురం మండల పరిధిలో కొండాపురం పొట్టిపల్లి ఎర్రపాలెం అగ్రహారం వెలిగండ్ల చింతలదేవి గ్రామాల్లో నిత్యావసర వస్తువులు, కూరగాయల పంపిణీ చేశారు. దాదాపు 125 కుటుంబాలకు సహాయం అందించారు. మొత్తం ఉపాధ్యాయుల నుండి 48 వేల రూపాయలు,ఇతర దాతల నుండి 23 వేల రూపాయలు విరాళం అందగా, కావలి అడవి రాజుపాలెం డాక్టర్ రమేష్ గారి సహకారం తో నిత్యావసర వస్తువులు అందించారు. పారిశుధ్య కార్మికులకు మాస్కులు పంపిణీ చేశారు. టీ.వీ.ఎస్ ట్రస్ట్ కూడా సహకారం అందించింది. ఈ కార్యక్రమంలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి.యస్.అనిల్, చెన్నకృష్ణయ్య, జిల్లా కార్యదర్శి పి. మాధవ, వి.మాధవ, సి.ఆర్.ఎం. లక్ష్మి, తోట వెంకటేశ్వర్లు, పరమేశ్వరరావు, భీమేశ్వరరావు, రమణమూర్తి, చిరంజీవి, సురేష్, రామారావు, మోహన్, రామయ్య, రమణయ్య, శివకుమార్, పున్నారావు, రాజ శేఖర్, బ్రహ్మయ్య, రవిచంద్ర, మధు, కృష్ణయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**జలదంకి**



జలదంకి మండల శాఖ ఆధ్వర్యంలో జలదంకి లోని చల్లా యానాదుల కాలనీలో 70 కుటుంబాలకు నిత్యావసర వస్తువులు, కూరగాయలు అందించారు. 34000 రూపాయలు విరాళం 30 మంది ఉపాధ్యాయులు అందించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి.వెంకటేశ్వర్లు, రాజేంద్రబాబు, కోదండరామిరెడ్డి, రవిబాబు, చినరాములు, కె.కృష్ణారెడ్డి, డి.సురేష్ బాబు, సాబ్జాన్, దుర్గాప్రసాద్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**కావలి**



కావలి రూరల్ మండల శాఖ ఆధ్వర్యంలోని కావలి మండల పరిధిలో అవిడి తోట, ఆకుతోట కాలనీ, తుమ్మలపెంట గిరిజన కాలనీ, అడవి రాజుపాలెం ఎస్సీ కాలనీల లోని 1126 గిరిజన కుటుంబాలకు నిత్యావసర వస్తువులు, కూరగాయలు పంపిణీ చేశారు. మండలంలో మొత్తం 80600 రూపాయలు వసూలు చేశారు. 55 మంది ఉపాధ్యాయులు విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్ వెంకటేశ్వర్లు, పి.సుధాకర్ రావు, జిల్లాకార్యదర్శి పి.మాధవ, రామచంద్రారెడ్డి, తిరుమల, శ్రీనివాసులు, మోహన్, టి.శ్రీనివాసరావు, వి.వి. రమణయ్య, సిహెచ్ శ్రీనివాసులు, మాధవరావు, చెన్నకృష్ణయ్య, సిద్దిక్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

**కావలి పట్టణ శాఖ**



కావలి పట్టణ శాఖ ఆధ్వర్యంలో బుడంగుంట ఎస్సీ కాలనీ నందు సరుకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మొత్తం 24 వేల రూపాయలు విరాళం 20 మంది ఉపాధ్యాయుల ద్వారా అందింది. మొత్తం 74 గిరిజన కుటుంబాలకు నిత్యావసర వస్తువులు, కూర గాయలు అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ శాఖ అధ్యక్షులు సి.హెచ్. బ్రహ్మయ్య, బ్రహ్మదేవం శ్రీనివాసులు, ముదిరాజ్, ఏ. రమణయ్య, పి. మాధవరావు, బి.వెంకటేశ్వర్లు, కె.నారాయణ, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. సీఐటీయూ నుండి పెంచలయ్య, డివైఎఫ్ఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

**బోగోలు**



బోగోలు మండలం లో రెండు విడతలుగా పాత బిట్రగుంట ఎస్సీ కాలనీ, కొండ బిట్రగుంట ఎస్సీ కాలనీ నందు 140 గిరిజన కుటుంబాలకు నిత్యావసర వస్తువులు, కూరగాయల పంపిణీ చేశారు. మండలంలోని యాభై తొమ్మిది మంది ఉపాధ్యాయుల ద్వారా విరాళం అందినది. ఈ కార్యక్రమాల్లో మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.ఆనంద్ గారు, మాధవరావు గారు, జిల్లా కార్యదర్శి పిమాధవ్ గారు, తోట వెంకటేశ్వర్లు, వేణు, ఆంజనేయులు, లూర్తు రాజు, ప్రసాద్ రావు, వెంకటరావు, ఆర్.శ్రీనివాసులు, ఎస్.రామకృష్ణ, ఆర్.శ్రీనివాసులు, టి.శ్రీనివాసరావు, ఎంపీడీవో నర్సారెడ్డి గారు,యం.ఇ.వో.జయంతి బాబు గారు, ఎస్.ఐ. సుమన్ గారు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెంకయ్య గారు పాల్గొన్నారు.

**అల్లూరు**



అల్లూరు యు.టి.ఎఫ్. మండల శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 25న అల్లూరు మండల పరిధిలోని రాజారెడ్డి కాలనీ, పేరంటాల తోపు, చెరువు కట్ట కింద (గ్రద్ద గుంట రోడ్డు) నివసిస్తున్న 90 పేద కుటుంబాలకు వివిధ రకాల నిత్యావసర సరుకులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్, ఎస్సై గార్లు పాల్గొనడం జరిగింది. మండల యూటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చెంచు సుబ్బయ్య, కిరణ్, జిల్లా ప్రధానకార్యదర్శి తులసి రాంబాబు, జిల్లా కార్యదర్శి నాగిరెడ్డి, ఆర్.కె.జె.సి. ప్రధానోపాధ్యాయులు యం.గంగిరెడ్డి గారు, అజయకుమార్ మండ లంలోని ఉపాధ్యాయులు యం.శ్రీనివాసులు, యన్.మల్లికార్జున, యం. రవీంద్ర, యస్.కె.అహమ్మద్ బాష, ఐ.రామమూర్తి, పి.శ్రీనివాసులు, కె.రవి, యస్.కె. సులోజాన్, బి.వెంకయ్య, పి.విమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

**విడవలూరు**



విడవలూరు మండల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ పిలుపు మేరకు విడవలూరు మండలం లోని చౌకచర్ల, పార్లపల్లి తదితర గ్రామాల కాలనీలలో నివసిస్తున్న 70 పేద కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి 600 రూపాయలు విలువచేసే బియ్యం మరియు ఇతర సరుకులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష,ప్రధానకార్యదర్శులు ఎస్.కె.జానీ భాష, విశ్వనాథ్, జిల్లా గౌరవ అధ్యక్షులు యం.మస్తానయ్య, మండల గౌరవ అధ్యక్షులు ఎ.మస్తానయ్య, కోశాధికారి పి.రవీంద్ర బాబు, ఎం.శ్రీనివాసులు, పి.సుధాకర్, సి.హెచ్.మోహన్ రావు, మధుసూదనరావు, ఎస్.కె. గౌస్ బాష, యస్.కె.రంతుల్ల తదితరులు పాల్గొన్నారు.

**కొడవలూరు**



కొడవలూరు మండలం శాఖ ఆధ్వర్యంలో పలు మార్లు అనేక పేద కుటుంబాలకు ఆహారం, సరుకులు పంపిణీ చేశారు. రాజు పాళెం, గుండాలమ్మపాళెం, నీలగిరి సంఘం, రామన్నపాళెం, యల్లాయపాళెం తదితర గ్రామాలలో 108 గిరిజన కుటుంబాలకు

ఆపన్న హస్తం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జి. నాగభూషణం, నరసింహారావు, కృష్ణారెడ్డి, గౌస్ బాష, రమణప్రసాద్, కాజారసూల్ మల్లికార్జునరావు, మోహన్ రావు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

**కోవూరు**



కోవూరు యు.టి.ఎఫ్. మండల శాఖ ఆధ్వర్యంలో పాటూరు కొత్తకాలనీ, ఇనమడుగు ఈశ్వరమ్మగుంట, పడుగుపాడు చంద్రమౌళి నగర్ కాలనీలలోని పేద ప్రజలకు వివిధ రకాల సరుకులు, కూరగాయలు, ఆహారం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం.పి.డి.ఓ, తహసిల్దారు గారు పాల్గొని యు.టి.ఎఫ్. చేపడుతున్న సేవా కార్యక్రమాలు అద్వితీయమైనవని ప్రశంసించారు. రేషన్ కార్డు లేని నిరుపేదలను గుర్తించి వారికి ఆహార సరుకులు, కూరగాయలు పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు శేఖర్ బాబు, జయప్రకాష్, రాష్ట్ర కార్యదర్శి కె.పరంధామయ్య గారు, జిల్లా ప్రధానకార్యదర్శి కే. తులసి రాంబాబు గారు, జిల్లా కార్యదర్శి నాగిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.వి.చలపతి శర్మ గారు, మహిళా నాయకురాలు భారతిగారు, సుబ్బారావు, మల్లికార్జునరావు, వసంతకుమార్, అబ్దుల్రెహమాన్,ఖాజావలి,రంతుల్లా, శివకుమార్, వెంకయ్య, తదితర ఉపాధ్యాయులు, సిఐటియు నాయకులు గండవరపు శేషయ్య గారు, జన విజ్ఞాన వేదిక నాయకులు భాస్కర్ రావు, బ్రహ్మయ్య ,ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

**బుచ్చి రెడ్డి పాళెం**



యుటిఎఫ్ బుచ్చిరెడ్డి పాళెం ప్రాంతీయ శాఖ ఆధ్వర్యంలో కోవిడ్- 19 లాక్ డౌన్ వల్ల ఉపాధి కోల్పోయిన నిరుపేద కుటుంబాలకు నిత్యావసర వస్తువులు, కూరగాయలు అందించడం, అన్నదానం చేయడం జరిగింది. మొత్తం 2 లక్షల 30 వేల రూపాయలు విరాళాలు సేకరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బుచ్చి, సంగం, దగదర్తి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యకర్తలు, మిత్రులు పాల్గొనడం జరిగింది. ఈ మొత్తం కార్యక్రమానికి జిల్లా కోశాధికారి వి.వి.శేషులు, రాష్ట్ర కౌన్సిలర్ శ్రావణ్ కుమార్ నేతృత్వం వహించారు. బుచ్చి మండల పరిధిలోని పోలినాయుడు చెరువు నందలి 120 కుటుంబాలకు బియ్యం, నిత్యావసర వస్తువులు 500 రూపాయలు విలువ చేసే వస్తువుల్ని అందజేయడం జరిగింది. బుచ్చి నగర పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు 75 కుటుంబాలకు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు గారి చేతుల మీదుగా నిత్యావసర వస్తువుల పంపిణీ చేయడం జరిగింది. యుటిఎఫ్, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పెనుబల్లి గ్రామంలో 1040 కుటుంబాలకు ఎనిమిది రకాల కూరగాయలు పంపిణి చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు ముత్యాల గురునాధం, డివైఎఫ్ఐ కార్యకర్తలు పాల్గొన్నారు. బుచ్చి మండలం లోని కాగులపాడు అంకమ్మ ఎస్సీ కాలనీలో 56 కుటుంబాలకు నిత్యావసర వస్తువులు, అరుంధతి వాడలో 70 కుటుంబాలకు కూరగాయలు పంపిణీ చేశారు. దామరమడుగులో కొట్టాలు ప్రాంతంలో 85 గిరిజన కుటుంబాలకు కూరగాయలు పంపిణీ చేయడం జరిగింది.

**దగదర్తి**



దగదర్తి మండల యు.టి.యఫ్. శాఖ, హితం ఫౌండేషన్ సహకారంతో మరియు యు.టి.యఫ్. ప్రధాన బాధ్యులు నవ కోటేశ్వరరావు, తులసి రాంబాబుల ప్రేరణతో నెల్లూరులో కాగితాలు ఏరుకునే సుమారు రెండు వందల కుటుంబాలకు 60 వేల రూపాయలు విలువ చేసే బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. దగదర్తి మండల పరిధిలోని తడకలూరు, చౌట పుత్తేడు, తురిమెర్లలోని 75 గిరిజన కుటుంబాలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది. దగదర్తి మండలంలో దక్షిణమిట్ట, ఉప్పలపాడు, రామలింగాపురంలలో 55 ఎస్టీ కుటుంబాలకు 350 విలువ చేసే నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది. పై సహాయ కార్యక్రమాల్లో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్. నవకోటేశ్వరరావు గారు, కే. తులసిరాంబాబు గారు, జిల్లా కోశాధికారి వి.వి.శేషులు, రాష్ట్ర కౌన్సిలర్ శ్రావణ్ కుమార్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి.సి.సుధాకర్, కె.సురేంద్ర బాబు, జి.వంశి చరణ్ , వి.గోపి, యం.రసూల్, జి.వేణు, కె.సుబ్రహ్మణ్యం, కె.జనార్ధన్, వి.బాల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

**సంగం**

బుచ్చి ప్రాంతీయంగా సంగం మండల శాఖ ఆధ్వర్యంలో అన్నారెడ్డిపాలెం లోని 50 గిరిజన కుటుంబాలకు నిత్యావసర

సరుకులను పంపిణీ చేయడం జరిగింది. దువ్వూరు, వెంగాగారెడ్డి పాలెం గ్రామాల్లోని 60 గిరిజన కుటుంబాలకు నిత్యావసర వస్తువుల్ని పంపిణీ చేయడం జరిగింది.



ఈ కార్యక్రమాల్లో జిల్లా కోశాధికారి వి.వి.శేషులు, రాష్ట్ర కౌన్సిలర్ శ్రావణ్ కుమార్, సంగం మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు టీ.మోహన్, కె.గంగాధర్, యస్.నాగమల్లికార్జున, పి.రవీంద్రబాబు, టి.చెంచుమురళి, వి.బి.శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏ.ఎస్.పేట



మండల పరిధిలో 105 నిరుపేద గిరిజన కుటుంబాలకు చందులూరుపాడు, చిరమన, హసనాపురం, శ్రీకొలను, చిన్నబ్బీపురం, గుడిపాడు, చౌట భీమవరం మరియు ఏ.ఎస్.పేట పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులతో పాటు ఒక్కొక్క కుటుంబానికి 15 రకాలు రూ.520 విలువైన నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది. మన కార్యకర్తలు మరియు 56 మంది దాతలు సహకరించడంతో రూ.73272/- సేకరించి దాదాపు 105 కుటుంబాలకు సరకులు పంపిణీ చేశారు. 20మంది కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లాకార్యదర్శి ఏ.మురళీధర్, మండల అధ్యక్షుడు ఎస్.కె.నాయిమ్అహమ్మద్, ప్రధాన కార్యదర్శి జి.సుబ్బయ్య కరోన మహమ్మారి వ్యాధి పట్ల వ్యక్తిగత పరిశుభ్రత, సామాజిక దూరం పాటిస్తూ లాక్ డౌన్ నేపధ్యంలో ఇంటిలోనే ఉంటూ ముఖానికి మాస్క్ కట్టుకుని అత్యవరమైతేనే బయటికి రావాలని ప్రజలకు అవగాహన చేస్తూ కీ.శే. ఊరుటూరు వెంకట్రామయ్య (చాబు) ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకొని వారి కుమారుడు ఉపాధ్యాయుడైన మల్లిఖార్జునరావు గారి దాతృత్వంతో రూ.13000/-ల ఖర్చుతో 1100 కర్చీఫ్ (జేబురుమాల) లను ప్రజలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాత మల్లిఖార్జునరావు, మండల ప్రధాన కార్యదర్శి జి.సుబ్బయ్య, బి.యద్దలయ్య, ఎం.నాయబ్, ఎస్కె.గౌస్ బాషా, ఎస్.కె.జిలానిపాషా, ఎస్.కె.అబ్దుల్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు



యుటియఫ్ ఆత్మకూరు మండలశాఖ సామాజిక స్పృహతో కరోన లాక్ డౌన్ సమయంలో నిరుపేద కుటుంబాల కొరకు చేసిన సహాయ కార్యక్రమలు ఉపాధ్యాయులలో మంచి స్పందన తీసుకొనేవచ్చింది. 85 మంది దాతల సహకారంతో రూ 73350/- లు సేకరించిరి. దాదాపు 186 పేద కుటుంబాలను గుర్తించి రూ 500/- లకు సరిపడా నిత్యావసరాల సరుకులను పంపిణీ చేసిరి.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శివప్రసాద్, మండల అధ్యక్షుడు ఎం.గంగాధర్, ప్రధానకార్యదర్శి. ఎస్.కె.ఖాదర్ బాషా మరియు సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనంతసాగరం



ఏప్రిల్ 14న కరోనా లాక్ డౌన్ సందర్భంగా మండలంలోని 91 మంది ఉపాధ్యాయ, ఉపాధ్యాయినిల సహకారంతో రూ.78250/-లు సేకరించారు. మినగల్లు, ఇస్కపల్లి, బెడుసుపల్లి, నలరాజుపాలెం గ్రామాల్లోని 189 పేద కుటుంబాలకు ఒక్కొక్క ఇంటికి సుమారు రూ. 510/- విలువ కలిగిన నిత్యావసర వస్తువులు అందించారు. ఉత్సాహంగా ఉపాధ్యాయులు సహకారం అందించారు.

ఈ కార్యక్రమంలో జె.వి.వి.జిల్లా నాయకులు పెంచలయ్య, రిటైర్డ్ డాక్టర్ సుధాకర్ గారు, యు.టి.యఫ్. నాయకులు ఖాజామొద్దీన్, వెంకటేశ్వర రెడ్డి, నాయబ్జాని, రమేష్ బాబు, వలిఅహ్మద్, మహబూబ్ భాష, రంతుల్లా, నరసింహులు, డి.సుబ్బారావు, బి.సుబ్బారావు వెంకటేశ్వర్లు నాయుడు, హరిప్రసాద్, యన్. చిన్నయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఇందుకూరుపేట

ఇందుకూరుపేట యు.టి.ఎఫ్. మండల శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల నుంచి లక్ష రూపాయలు పైగా సేకరించి వివిధ దఫాలుగా ఇందుకూరుపేట కొత్తూరుపాలెం సత్రం కాలనీలోని దాదాపు 250 గిరిజన కుటుంబాలకు నిత్యావసర సరుకులు, కూరగాయలు, గ్లౌజులు అందించడం జరిగింది.



ఈ కార్యక్రమంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నరసింహం, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.తులసి రాంబాబు, కోశాధికారి బి.వెంకటేశ్వర్లు అసోసియేట్ అధ్యక్షులు ఎస్.సాజిదా, యం. చెంచయ్య, గౌరవ అధ్యక్షులు కె.శ్రీనివాసులు, రఘునాథ్, ఇ.వి. నారాయణ, గిరిధర్, జిల్లా కార్యదర్శి మధుసూదనరావు, ప్రధానోపాధ్యాయులు చలపతి తదితరులు పాల్గొన్నారు.

### నెల్లూరు రూరల్



లాక్ డౌన్ కారణంగా ఉపాధి కోల్పోయిన పేద బలహీన బడుగువర్గాలకు యుటిఎఫ్ మూడు సూత్రాలలో ఒకటైన సామాజిక స్పృహలో భాగంగా నెల్లూరు రూరల్ మండల శాఖ, నెల్లూరు నగర శాఖ సంయుక్తంగా దాదాపు నాలుగు లక్షల రూపాయలతో 1500 కుటుంబాలకు 500 రూపాయల విలువ గల నిత్యావసర సరుకులు, కూరగాయలు అందించి రాష్ట్ర ,జిల్లా శాఖలు ఇచ్చిన ప్రోత్సాహంతో ఆదుకోవడం జరిగింది. ఈ బృహత్తర కార్యక్రమానికి సహాయం అందించిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులందరికీ పేరు పేరునా అభినందనలు తెలియజేస్తున్నాము.

### నెల్లూరు రూరల్ మండల శాఖ నిర్వహించిన కార్యక్రమాలు



కోదూరుపాడు , సౌత్ రాజు పాలెం ఎస్సీ కాలనీలలో 160 కుటుంబాలకు నిత్యావసర సరుకులను యుటిఎఫ్ రాష్ట్ర, జిల్లా, మండల నాయకుల, స్థానిక గ్రామ పెద్దలు పరమేశ్వర్ రెడ్డి గారు మరియు స్థానిక ఉపాధ్యాయుల సమక్షంలో పంపిణీ చేయడం జరిగింది. చవట మిట్ట గిరిజన కాలనిలో ఎల్ఐసి మరియు యుటిఎఫ్ వారు సంయుక్తంగా 125 కుటుంబాలకు నిత్యావసరసరుకులను యుటిఎఫ్ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు మరియు ఎల్ఐసి నాయకులు నగేష్ మరియు సిఐటియు జిల్లా, మండల నాయకులు రమేష్ మరియు ప్రముఖ వైద్యులు డాక్టర్ యం.వి.రమణయ్య గారు సమక్షంలో సామాజిక దూరం పాటిస్తూ పంపిణీ చేయడం జరిగింది. కొత్తూరు గిరిజన కాలని ప్రాంతంలో 140 కుటుంబాలకు,ఇందిరమ్మ కాలనీ హౌసింగ్ బోర్డ్ కాలనీ, సంగం గిరిజన కాలని ఈ ప్రాంతాలలో 130 కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది.

### నెల్లూరు పట్టణం



### నెల్లూరు నగర శాఖ నిర్వహించిన సేవా కార్యక్రమాలు

బర్మాషెల్ గుంట ప్రాంతంలో 130 నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులను మన ప్రియతమ ఎమ్మెల్సీ వి.బాల సుబ్రమణ్యం గారి సమక్షంలో పంపిణీ కార్యక్రమం జరిగింది. బోడిగాడి తోట కాలనీ ప్రాంతంలో 130 నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులను యుటిఎఫ్ రాష్ట్ర జిల్లా నాయకులు సమక్షంలో పంపిణీ. చేయడం జరిగింది.

### భోజన ప్యాకెట్లు పంపిణీ

నెల్లూరు నగర శాఖ, జన విజ్ఞాన వేదిక నగర కమిటీ నిర్వహిస్తున్న ప్రజా వంటశాల ద్వారా దాదాపు రెండు వేల మందికి భోజన ప్యాకెట్లను నాలుగు రోజుల పాటు ఉపాధి కోల్పోయి ఆకలితో అలమటిస్తున్న పేద ప్రజలకు పంపిణీ చేయడం జరిగింది. సహాయ సహకారాలు అందించిన నగర కమిటీకి ఉద్యమ నమస్సుమాంజలులు.

పై సహాయ కార్యక్రమాల్లో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె పరంధామయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కే.తులసి రాంబాబు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎం.సి.అచ్చయ్య, జిల్లా కార్యదర్శి ఎం.మధుసూదనరావు, రాష్ట్ర కౌన్సిలర్ డి.గోపాల్ గారు, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సి.హెచ్.నరసింహారావు, సి.హెచ్. రవికాంత్, సతీష్ కుమార్ అబ్దుల్ హక్, మురళీధర్, గయాజ్, ఖాదర్ మస్తాన్, సనావుల్లా, రూరల్ మండల కమిటీ నాయకులు ఎస్.కె రియాజ్, బి.రాజశేఖర్, ఎస్.కె.జమీర్ అహ్మద్, యన్.సురేంద్ర బాబు, ఎంజే.నరసరాజు, బి. దయాకర్, జన విజ్ఞాన వేదిక నగర కమిటీ అధ్యక్షులు విజయ్ కుమార్, సిఐటియు జిల్లా నాయకులు మూలం రమేష్ గారు పాల్గొన్నారు.

## తోటపల్లిగూడూరు



తోటపల్లిగూడూరు యు.టి.ఎఫ్. మండల శాఖ ఆధ్వర్యంలో 72 పేద కుటుంబాల వారికి 38 వేల విలువ చేసే నిత్యావసర సరుకులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు భాస్కర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.తులసి రాంబాబు గారు, రాష్ట్ర కౌన్సిలర్ డి.గోపాల్ గారు, ప్రసాద్ గారు, కుమార్, సోమశేఖర్, సుబ్బారెడ్డి, దయాకర్, సుబ్బరాయుడు, గురుమూర్తి, దేవదానం, తదితరులు పాల్గొన్నారు.

## ముత్తుకూరు



ముత్తుకూరు యు.టి.ఎఫ్. మండల శాఖ ఆధ్వర్యంలో 28 మంది ఉపాధ్యాయుల నుండి సేకరించిన 43 వేల రూపాయల విరాళం తో 75 మంది గిరిజన కుటుంబాలకు వివిధ రకాల అందించడం జరిగింది. మండల స్థాయి అధికారులు, ఎంపిడిఓ గారు పాల్గొని యు.టి.ఎ.ఫ్ సేవా కార్యక్రమాలు స్ఫూర్తిగా తీసుకొని దాతలు విరివిగా స్పందించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మండల యూ.టీ.ఎఫ్. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజగోపాల్, జిల్లాకార్యదర్శి కె.తులసి రాంబాబు గారు, ప్రభాకర్ రెడ్డి, ఫకీరయ్య, ప్రసాద్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాచలం



వెంకటాచలం మండలం లోని యు.టి.ఎఫ్. శాఖ ఆధ్వర్యంలో 51 మంది ఉపాధ్యాయుల నుండి సేకరించిన 47 వేల రూపాయలకు పైగా విరాళంతో 44 పేద కుటుంబాలకు సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమణయ్య, విజయ్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి తులసి రాంబాబు గారు, రాష్ట్ర కౌన్సిలర్ బి.గోపాల్ గారు, పి గోపీనాథ్, వెంకయ్య ,అసోసియేట్ అధ్యక్షులు విజయ మోహన్ ,వెంకటేశ్వర్లు తో పాటు పదిమంది దాకా మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పొదలకూరు



యుటియఫ్ పొదలకూరు మండలశాఖ సామాజిక స్పృహతో కరోన లాక్ డౌన్ సమయంలో 270 నిరుపేదల కుటుంబాల కొరకు రూ.92111/-లు సేకరించింది. ఇందుకై 109 మంది ఉపాధ్యాయులు సహకారం అందించారు. అయ్యగారిపాలెం, ప్రభగిరిపట్నం, తాటిపర్తి గ్రామంలో కార్డ్ లేని పేద లకు 5 కిలోల బియ్యం అందించారు.

ఈ కార్యక్రమంలో యు.టి.ఎఫ్ పొదలకూరు మండలశాఖ గౌరవ అధ్యక్షులు జి.నారాయణరెడ్డి గారు, అధ్యక్షులు ఎ.నాగయ్య, సహాధ్యక్షులు బి.నాగరాజు మరియు పి.శైలజ, ప్రధానకార్యదర్శి పి.వి.సుబ్బారావు, కోశాధికారి ఎం.రవి, సీనియర్ కార్యకర్తలు కె.జయరామయ్యా, జీ.పుల్లయ్య, అంకిరెడ్డి, బి.వెంకటేశ్వర్లు , పి.వనామాలి, బి.వి.కళ్యాణ్, జి.సురేంద్ర, యన్.జనార్ధన్ రావు ,వై.నిర్మల,పెంచల నరసయ్య గార్లు మరియు కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేశారు.

## చేజర్ల



చేజర్ల మండల శాఖ కరోనా మహమ్మారి కారణంగా ఉపాది కోల్పోయిన 300 నిరుపేద కుటుంబాలకు సహాయం చేశారు. 100 మంది మన కార్యకర్తలు, దాతలు సహకారంతో మొత్తం రూ. 80,052 /-లు సేకరించాం. కూరగాయలు, నిత్యావసర వస్తువులను తూర్పు కంభంపాడు, కోటితీర్ధం, చేజర్ల పారిశుద్ధ్య కార్మికులకు పెరుమాళ్లపాడు, పుట్టుపల్లి, చెల్లపనాయుడు పల్లి లో పంపిణి చేసిరి. ఈ విద్యా సంవత్సరంలో మండల ఉపాధ్యాయుల సహకారంతో పలు రకాలైన సహాయ కార్యక్రమాలు చేసినవి రూ. 2,03,052-00 (రెండు లక్షల మూడు వేల యాభై రెండు రూపాయలు) ఉంటాయి.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీమతి గీతావాణి గారు మరియు యు.టి.యఫ్. కార్యకర్తలు యం.రవిబాబు, ఆర్..వెంకట కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు ఎ.సుబ్బరత్నం, ఎ.సుబ్రహ్మణ్యం, సాధిక్, యం.శ్రీనివాసులు గార్లు పాల్గొన్నారు.

**కలువాయి**




కరోనా వల్ల ఇబ్బందులు పడుతున్న పేదవారికి మన కలువాయి యూటీఎఫ్ మండల శాఖ తరపున 1) కొలవపల్ల 2)నూకనపల్లి 3)వెంకటరెడ్డి పల్లి. 4)రాజుపాలెం గ్రామాలలో సన్న బియ్యం తో కూడిన నిత్యావసర సరుకులు %ఉ% కూరగాయలు రూ.71516/-లకు 267 పేద కుటుంబాలకు 6 విడతలుగా పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పి.శ్రీనివాసులు, మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు మస్తాన్ బాబు, గురు బ్రహ్మస్వరరావు, ఏ.మల్లికార్జున, బి.శ్రీనివాసులు, వెంకటరమణ, జనార్దన్, షఫి, పెంచలయ్య, ఓబులేసు, కేశవులు, శ్రీనివాసులు, పెంచల నరసింహం, శ్రీహరి,రవి కార్యకర్తలు పాల్గొన్నారు.

**రాపూరు**



యుటియఫ్ రాపూరు మండలశాఖ సామాజిక స్పృహతో కరోన లాక్ డౌన్ సమయంలో నిరుపేద గిరిజన, పారిశుధ్య కార్మికుల కుటుంబాల కొరకు 43 మంది కార్యకర్తల నుంచి రూ 53000/-లు సేకరించింది.100 పేద కుటుంబాలకు సరుకులు పంపిణి చేసినవారు. లాక్ డౌన్ లో భాగంగా అన్నార్దుల ఆకలి తీర్చడం అనే మహత్తర ఆశయంతో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాపూరు శాఖ పిలుపు మేరకు మన కార్యకర్తల, దాతల సహాయ సహకారాలతో గిరిజన కాలనీలోని పేదలకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసిరి.

ఈ కార్యక్రమంలో సీనియర్ కార్యకర్త పి.హరిప్రసాద్ రెడ్డి, మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.వి.బి.ప్రసాద్, ఆర్.శ్రీనివాసులు మరియు స్థానిక కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేశారు.

**సైదాపురం**



రాష్ట్ర మరియు జిల్లా శాఖల పిలుపు లో భాగంగా సైదాపురం మండలంలో కరోనా సహాయక చర్యలు చేపట్టడమైనది. ఉపాధ్యాయులు 28మంది విరాళాలుగా రూ 22500/-లు ఇచ్చారు. సైదాపురం మండలం ఆదూరుపల్లి గిరిజన కాలనీ మరియు సైదాపురం లోని గిరిజన కుటుంబాలు మొత్తం 60 కుటుంబాలకు నిత్యావసర వస్తువులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జి. సుధీర్, రాష్ట్ర కౌన్సిలరు టి.వాసుదేవరావు, మండల నాయకులు పి. సోమయ్య, అష్పక్, %దీ%. వెంకటేశ్వర్లు, పి.వెంకటేశ్వర్లు, యం. చెంచయ్య, గూడూరు టౌన్ నాయకులు బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొనడం జరిగింది.

**మనుబోలు**



మనుబోలు మండల శాఖ ఇచ్చిన పిలుపుతో 45 మంది మన కార్యకర్తలు, దాతలు ద్వారా రూ.54317/- లు సేకరించింది. నిత్యావసర సరుకులు మరియు కూరగాయలను మడమనూరు జి.సి., కొలనకుదురు గిరిజన కాలనీ, కట్టువపల్లి గిరిజనకాలనీ, వెంకన్నపాలెం కాలనీల యందు గల 340 పేద కుటుంబాలకు పంపిణి చేయడం జరిగింది. ఇందులో అనిల్ కుమార్, శ్రీనివాసులు, మోహన్ రావు, రామయ్య, శివ, సుదీర్, శ్రీను, చిన్నయ్య, విజయ భాస్కర్, సుధాకరయ్య మొదలగువారు పాల్గొన్నారు.

**గూడూరు రూరల్**



కరోనా బాధితుల సహాయార్థం మండల శాఖ ఇచ్చిన పిలుపుకు ఉపాధ్యాయులు సానుకూలంగా స్పందించారు. అతి తక్కువ సమయంలో 37 మంది మన కార్యకర్తలు విరాళం గా రూ 40248/

– లు సమకూర్చారు. గూడూరు మండలం లోని వెడిచెర్ల గిరిజన కాలనీలో 70 రేషన్ కార్డ్ లేని పేద కుటుంబాలకు, పడాలపల్లి గిరిజన కాలనీ లో 30 పేద కుటుంబాలకు నిత్యావసర వస్తువుల పంపిణి జరిగింది.

ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్ఐ జి.పుల్లారావు. హెచ్ఎం రవూఫ్, యుటియఫ్ నాయకులు, జి. సుధీర్, అట్ల రవి, రాధాకృష్ణంరాజు, మురళి సింగ్, లక్ష్మి కుమార్, ప్రతాప్, ప్రకాష్ రాజు, గిరిబాబు పాల్గొన్నారు.

**గూడూరు పట్టణ**




మన శాఖ ఇచ్చిన పిలుపుకు స్పందించి 30 మంది ఉపాధ్యాయులు విరాళంగా రూ 75500/- లు ఇచ్చారు. గూడూరు పట్టణంలోని వరదానగర్ చెరువు కట్టా లోని 60 మంది నిరుపేద కుటుంబాలకు కమీషనర్ శ్రీ వై.ఓబులేశు గారి ద్వారా పంపిణి చేశారు. గూడూరు పట్టణ శాఖ లాక్ డౌన్ వల్ల నిరాశ్రయులైన వారికి నిత్యావసర వస్తువులను 215 పేద లకు పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కేశవులు, జిల్లా బాధ్యులు సుధీర్, వాసుదేవ రావు, శాఖ బాధ్యులు ప్రాణేష్, పి.బాలసుబ్రమణ్యం, సీనియర్ ఉపాధ్యాయులు వెంకటయ్య, రవి, భారతి, శివాజీ, రామచంద్రారెడ్డి, చంద్రమోహన్, రవూఫ్, బాలు, బాబ్జి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

**చిల్లకూరు**



జిల్లా శాఖ ఇచ్చిన పిలుపు మేరకు నిరుపేదలకు సహాయం చేయడానికై మండల శాఖ 72 మంది ఉపాధ్యాయుల నుంచి విరాళాలుగా రూ 88000/- లు సేకరించింది. మండలంలోని కలవకొండ,కోవూరి వారి పాళెం, ఉడతావారిపాళెం, చింతవరం, మోమిడి మరియు పును గుంటపాళెం గ్రామాల్లోని 150 పేద గిరిజన కుటుంబాలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా అధ్యక్షుడు యన్. నవకోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శులు జి.సుధీర్, ఏ.హరిబాబు, రాష్ట్ర కౌన్సిలర్ వాసుదేవరావు, మండల అధ్యక్షుడు లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి బి.చంద్రశేఖర్,మండల నాయకులు వై.శ్రీనివాసులు (వై.ఎస్.ఆర్.), శివాజీ, రామయ్య, దయాకర్, గురునాథ్, మురళి, పకీరయ్య, శ్రీనివాసులు, బుజ్జి బాబు, ప్రభాకర్, ఆర్.లీల, మమత మొదలగు కార్యకర్తలు పాల్గొన్నారు.

**కోట**



కోట మండలం యూ.టీ.ఎఫ్ శాఖ ఆధ్వర్యంలో 112 గిరిజన కుటుంబాలకు (చంద్రశేఖరపురం, యన్.బి.టి.కాలనీ, చిట్టెడు) ఒక్కొక్క కుటుంబానికి 500 విలువచేసే నిత్యావసరాలు పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక తహసీల్దారు మల్లికార్జున రావు, సీనియర్ యుటిఎఫ్ నాయకులు పి జనార్దన్ గారు, జిల్లా కార్యదర్శి యస్.కె.హుమాయిష్ గారు, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మొత్తం 10 మంది కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ మండలంలో దాతల సంఖ్య 40 మంది తమ తమ దాతృత్వాన్ని చాటుకున్నారు.

**వాకాడు**



వాకాడు మండల యు.టి.ఎఫ్. శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 16న 138 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక ఎస్.ఐ. బోజ్యానాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కె.దామోదర్ రెడ్డి పాల్గొన్నారు. యు.టి.ఎఫ్ కుటుంబ సంక్షేమ పథకం డైరెక్టర్ బి.రాజేష్ బాబు, జిల్లా ఆడిట్ కమిటీ మెంబరు ఐ.మస్తానయ్య, మండల కమిటీ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు తదితర ఉపాధ్యాయులు మొత్తం 15 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

**చిట్టమూరు**



చిట్టమూరు మండల యు.టి.ఎఫ్. శాఖ ఆధ్వర్యంలో 135 గిరిజన కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 500 రూపాయలు విలువచేసే నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చంద్రశేఖర్ సలహాలు ప్రోత్సాహంతో నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఈ. వేణుగోపాల్, జిల్లా కుటుంబ సంక్షేమ పథకం డైరెక్టర్ బి.రాజేష్ బాబు, జిల్లా కార్యవర్గ సభ్యురాలు శ్రీమతి జి.విజయ, మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, గౌరవాధ్యక్షులు మొత్తం 14 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఓజిలి**




మండలంలోని ముమ్మాయపాళెం గిరిజన కాలనిలో రెండో విడతగా 75 కుటంబాలకు జిల్లా కార్యదర్శులు యం.రామమూర్తి, కె.శేఖర్ ల ఆధ్వర్యంలో అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వై.రాజశేఖర్ రెడ్డి గారు, పి.సాయిమోహన్ రెడ్డి, కె.వి.క్రిష్ణమరాజు, శ్రీనివాసులు, ఎ.వి.శివప్రసాద్, కె.మల్లి ఖార్జున, టి.బాబూరావు, కె.సురేంద్ర పాల్గొన్నారు.

**నాయుడుపేట**




మన సంఘం ఇచ్చిన పిలుపు మేరకు మూడు మండలాల నుంచి కార్యకర్తలు, దాతలు 70మంది ఇచ్చిన విరాళాల మొత్తం రూ.56821/- ఈ మొత్తంలో మొదటి విడతగా నిత్యావసర సరుకులను నాయుడుపేట, ఏటిగట్టు గిరిజన కాలనీలోని 50 కుటుంబాలకు అందచేయడం జరిగింది. రైల్వే స్టేషన్, జూనియర్ కాలేజి దగ్గర ఉన్న 40 మంది కరోనా బాధితులకు ఒక్క రోజు మధ్యాహ్నం భోజనాలు ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు యం.రామ్మూర్తి, కె.శేఖర్, సీనియర్ నాయకులు వై.రాజశేఖర్ రెడ్డి గారు, పి.సాయి మోహన్ రెడ్డి, కె.వి.క్రిష్ణమరాజు, శ్రీనివాసులు, ఎ.వి.శివప్రసాద్, కె.మల్లిఖార్జున, టి.బాబూరావు, కె.సురేంద్ర పాల్గొన్నారు.

**పెళ్లకూరు**




దేశవ్యాప్తంగా లాక్ డౌన్ తో అనేక మంది ప్రజలు పనులులేక అవస్థలు పడుతున్నారు. ఈ సందర్భంగా పనులు లేక నిరాశ్రయుల యిన పెళ్ళకూరు మండలం లోని కానూరు గిరిజన కాలనీ లోని 70 మంది పేదవారిని ఆదుకోవడం మన కనీస సామాజిక బాధ్యతగా నిత్యావసర సరుకులు పంపిణి చేసారు. జిల్లా కార్యదర్శి ఎం.రామ్మూర్తి, నాయుడుపేట యుటియఫ్ ప్రాంతీయ శాఖ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు వై.రాజశేఖర్ రెడ్డి, పి.సాయి మోహన్ రెడ్డి, కె.వి. క్రిష్ణమరాజు, శ్రీ నివాసులు, ఎ.వి.శివ ప్రసాద్, కె.మల్లిఖార్జున, టి.బాబూరావు, కె. సురేంద్ర పాల్గొన్నారు.

**సూళ్లూరుపేట, దొరవారిసత్రం, తడ మండల ప్రాంతీయ శాఖలు**

రాష్ట్ర, జిల్లా సంఘ పిలుపుమేరకు ముందుగా స్పందించి సూళ్లూరుపేట ప్రాంతీయ మండల శాఖలు సామాజిక సేవా కార్యక్రమాలకు పూనుకున్నాయి. సామాజిక మాధ్యమాల్లో పిలుపును ఇచ్చిన వెంటనే యూ.టీ.ఎఫ్ కార్యకర్తలు, రిటైర్డ్ ఉపాధ్యాయులు, ఉద్యోగులు స్పందించి నగదుగా, వస్తువులు, దుస్తులు విరాళాలం గా అందించారు. యుటిఎఫ్ స్వతంత్రంగా చేసిన కార్యక్రమాల తోపాటు జన విజ్ఞాన వేదిక, సీఐటీయూ, షార్ ఉద్యోగుల సంఘం, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం లతో కలిసి కూడా కార్యక్రమాలు చేశాం. మన కార్యక్రమాలకు స్పందించి కొన్ని గ్రామాలలో గ్రామపెద్దలు, యువకులు కూడా ముందుకు వచ్చి ఆర్థికంగా ఆయా గ్రామాలలో సేవలందించారు. ఆ మేరకు ఇతరులకు కూడా స్ఫూర్తి కలిగించ గలిగిన ఘనత మన సంఘానికే దక్కింది.

**దొరవారిసత్రం**



దొరవారిసత్రం మండలం శాఖ ఆధ్వర్యంలో 38మంది దాతల నుంచి రూ.43576/-లు సేకరించారు. మండలంలోని గొల్లపాలెం, వి ఎస్ ఆర్ నగర్, వి ఎం ఆర్ నగర్ లలో నిత్యావసరాల సరకులు బియ్యం, కూరగాయలు, మాస్కులు పంపిణీ చేశారు. సిఐటియుతో కలిసి డాక్టర్ రవికాంత్ ఇచ్చిన రూ 75000/-లు తో పోలిరెడ్డిపాలెం జి.సి.లోని 55 పేద కుటుంబాలకు బియ్యం, కూరగాయలు, నిత్యవసర వస్తువులు, దుస్తులు అందించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ అధికారులు, రెవిన్యూ సిబ్బంది, సిఐటియు నాయకత్వం,జిల్లా కార్యదర్శి జి. జె. రాజశేఖర్, దొరవారి సత్రం మండల నాయకులు ఏం.రాధాకృష్ణయ్య, ఎన్.రమేష్, పరంధామయ్య, ఎన్. రమేష్, సి.సుబ్రహ్మణ్యం, ఎన్.దామోదరం సూళ్ళూరుపేట యూ.టి.ఎఫ్ నాయకులు పి.వెంకటస్వామి, తడ యూ.టి.ఎఫ్. నాయకులు ఎస్.బాబు హాజరైనారు.

**సూళ్ళూరుపేట**



సూళ్ళూరుపేట మండలం శాఖ విరాళాలకై ఇచ్చిన పిలుపుకు మంచి స్పందన వచ్చింది. 94 మంది దాతల సహకారంతో 100300/-లు సేకరించారు. మంగలంపాడు జి.సి, వెంగళరావు పురం, మన్నారు పోలూరు , కొన్నేంబట్టు, ఇలుపురు గ్రామాలలో 220 కుటుంబాలకు కూరగాయలు, బియ్యం, నిత్యావసర సరుకులు, బిస్కెట్లు(పిల్లలు కు), మాస్కులు యిచ్చారు.జన విజ్ఞాన వేదిక సహకారంతో డాక్టర్ రవికాంత్ ఇచ్చిన విరాళం తో. సూళ్ళూరుపేట గ్రామం లోని బాపూజీ కాలనీ గిరిజన కాలనీలోని 140 పేద కుటుంబాలు నిత్యావసర సరుకులు అందించినవి. శ్రీ కాళంగి ప్రభాకర్ గారు విరాళంగా ఇచ్చిన దుస్తులు, సిఐటియు, శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం ఉద్యోగుల తో కలిసి సూళ్ళూరుపేట ఎల్‌పిజి గ్యాస్ సరఫరా చేయు 20 మంది సిబ్బందికి మాస్కులు అందించినవి.

ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి.పద్మనాభయ్య, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి జి.జె.రాజశేఖర్, జిల్లా కుటుంబ సంక్షేమ పథకం డైరెక్టర్ కే. ప్రభాకర్ మరియు యూటీఎఫ్ మండల శాఖ బాధ్యులు పి.వెంకటస్వామి, ఓ.శ్రీనివాసులు, ఎం.వెంకటేశ్వర్లు, డి.సుబ్రహ్మణ్యం, బి.సుబ్రహ్మణ్యం తడ మండలం గౌరవ అధ్యక్షుడు ఎస్.బాబు, సి.అర్.పి.సుధాకర్ గ్రామ వాలంటీర్ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

**తడ**



తడ మండలం యూటీఎఫ్ ద్వారా జరిగిన విరాళాల మొత్తం : ?1,05,816 రూపాయలు. దాతల సంఖ్య: 87 లబ్ధి పొందిన కుటుంబాల సంఖ్య: 286, గ్రామాలు : అక్కంపేట జి సి, గ్రద్ద గుంట, తొండూరు సొసైటీ, అనపగుంట జి.సి., అండగుండాల జి.సి గ్రామాలలో బియ్యం, నిత్యావసర సరుకులు కూరగాయలు, మాస్కులు, బ్లీచింగ్ పౌడర్ ప్యాకెట్లు, బిస్కట్లు (పిల్లలకూ) అందించాయి. సిఐటియు కలిసి రూ 11500 /-లు సేకరించి ఖాసిం ఖాన్ కండ్రిగ గ్రామంలో రేషన్ కార్డు లేని 20 మంది కూలీలకు బియ్యం, కందిపప్పు అందించారు.

ఈ కార్యక్రమాలకు హాజరైన వారు స్థానిక ఎస్.ఐ జి.వేణు, ఎంపీడీవో శివయ్య, యం.ఈ.ఓ యన్.శ్రీనివాసులు, సి ఐ టి యు నాయకులు, యూటీఫ్ జిల్లా కార్యదర్శి జి.జె.రాజశేఖర్, తడ మండల శాఖ నాయకులు బాబు పాల్గొన్నారు.

**యూటీఫ్ వెంకటగిరి, డక్కిలి, బాలాయపల్లి ప్రాంతీయ మండల శాఖలు**

యూటీఫ్ వెంకటగిరి ప్రాంతీయ మండలశాఖ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేయుటకు కార్యకర్తలు, సభ్యుల, సానుభూతి పరుల దాతృత్వం తో రూ 2లక్షల సేకరించి కరోనా బాధితులకు సహాయ కార్యక్రమం చేయడమైంది.

**బాలాయపల్లి**

బాలాయపల్లి మండలం లో 21మంది దాతల ద్వారా రూ.22,500/-లు సేకరించి నిత్యావసర సరుకులను అంబలపూడి ఎస్‌టి కాలనీలో 40 పేద కుటుంబాలకు పంపిణీ చేయడమైనది.




ఈ కార్యక్రమంలో బాలాయపల్లి ఎస్ఐ నరసింహారావు, జిల్లా కార్యదర్శి ఎం.కుమార స్వామి బాలాయపల్లి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.రత్నశేఖర్, యం. రాంప్రసాద్ మరియు12 మంది కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**వెంకటగిరి**




వెంకటగిరి మండలంలో 77మంది దాతల ద్వారా రూ.97,207/ - సేకరించడం జరిగినది. వెంకటగిరి మండలం లో వెంకటేశ్వర పురం, ఆర్.ఎస్.కండ్రిగ, ధర్మచాట్లవారి కండ్రిగ, వడ్డి కండ్రిగ, మనులాల్ పేట గ్రామాల్లో 120 కుటుంబాలకు మరియు వెంకటగిరి పట్టణం లోని వలసకార్మికులు పారిశుధ్య కార్మికులు 1100 మందికి నిత్యావసర సరుకులు, భోజనం ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో సి.ఐ. అన్వర్ బాషా, తాసీల్దార్ గారు, మున్సిపల్ శానిటరి ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్ గారు, జిల్లా కార్యదర్శి యం.. కుమారస్వామి గారు, వెంకటగిరి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.సోమశేఖర్, ఏ.వెంకటేశ్వర్లు, సీనియర్ కార్యకర్తలు ఉదయకుమార్, సి.సుబ్రహ్మణ్యం గార్లు పాల్గొన్నారు.

**డక్కిలి**



డక్కిలి మండలంలో 53 మంది దాతల ద్వారా రూ.67,340, డక్కిలి ఎస్‌సి కాలనీలో 40 కుటుంబాలకు డక్కిలి ఎస్ఐ గోపి గారి ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి కుమారస్వామి గారు, డక్కిలి మండల అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు ఎం. వెంకటేశ్వర్లు, యస్.జయచంద్ర మరియు 10 మంది కార్యకర్తలు పాల్గొన్నారు. రూ.600/- ల విలువైన నిత్యావసర సరుకుల కిట్ లను 50 పేద కుటుంబాలకు పంపిణీ చేయడమైనది.